ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, ఏప్రిల్ 4, 2007

12 వ శా. స. X స. వాల్యూం -- VI నంబరు --1

శక సంవత్సరము - 1929, చైత్రం - 14

**WEDNESDAY, THE 4th APRIL, 2007**

**12 L.A. X S. VOL-- VI No. - 1**

**14 - Chaitra, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదవ సమావేశము : మొదటి రోజు )
బుధవారము, ఏప్రిల్ **4, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** ప్రకటనలు

**1.** **3-4-07** తేదీ నాటి గవర్నర్ గారి ప్రసంగపు ప్రతులను సభ ముందు ఉంచుట గురించి

**2.** గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సవరణల స్వీకరణకు గడువు గురించి

**3.** గవర్నర్ గారి ప్రసంగంపై తీర్మానం

**4.** సభా సమక్షంలో పెట్టిన పత్రము

**5.** సభా కార్యక్రమము

* * *

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : First, let me read out the notices given for various Adjournment Motions.

1) An Adjournment Motion given notice of by Sri Nara Chandrababu Naidu Garu and others regarding " The need to express solidarity for the State Bandh organized for the implementation of OBC Reservations."

2) An Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding the " Need to solve the problems of Gram Sevaks in the State."

3) An Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the " Need to resolve the problems of Gram Sevaks who are on Strike."

4) An Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy Garu and others regarding the " Need to resolve various problems of Gram Sevaks."

All the notices given for Adjournment Motions have been disallowed.

( గౌరవ తెలుగుదేశం, బిజెపి.,సిపిఐ,సిపిఐయం,టిఆర్ఎస్., సభ్యులందరూ తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు )

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రికల్)ః భూ సమస్య ఉంది. భూ సమస్యలో ఇది కూడా వస్తుంది...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఈరోజు గవర్నర్‌గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలపాలని నిర్ణయం తీసుకున్నాము. ఈ రోజు గవర్నర్‌గారి ప్రసంగం మీద ధన్యవాదాల తీర్మానం మీద మాట్లాడతారు కాబట్టిఆ అంశాన్ని తప్పనిసరిగా దీనితో లేవనెత్తడానికి అవకాశం ఉంది, దానిని ఉపయోగించుకోండి.

( గౌరవ సభ్యులు డా.జి. విజయరామారావు, శ్రీ చాడా వెంకటరెడ్డి గ్రామ సేవకుల గురించి మాట్లాడసాగారు)

విజయరామారావుగారు, చాడా వెంకటరెడ్డిగారు మీరు కూడా గ్రామ సేవకుల ఉద్యమం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఈ అంశం కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రస్తావన చేసి ప్రభుత్వం నుండి జవాబును రాబట్టుకోచ్చు.

( గౌరవ సభ్యులు శ్రీ డి. నరేంద్రకుమార్ రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమం జరుగుతోందిఅని మాట్లాడసాగారు )

MR. SPEAKER : We can raise all these things during the discussion on Governor's Address.

( అంతరాయం )

గ్రామ సేవకుల సమస్య మీద ఈ రోజు మాట్లాడే అవకాశం వస్తుంది. గవర్నర్‌గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే సమయంలో ఈ సమస్యను లేవనెత్తండి, అవకాశాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః (హిమాయత్‌నగర్) అధ్యక్షా, అధ్యక్షా.....

( అంతరాయం )

MR. SPEAKER : My appeal to the Hon'ble Members is.....గవర్నర్‌గారి ప్రసంగం మీద ధన్యవాదాల తీర్మానం ఉంది. ఉపన్యాసానికి ఇదొక మంచి అవకాశం. ఈ అవకాశం తీసుకొని అన్ని మ్యాటర్స్ చర్చించవచ్చు. You can very well utilize that opportunity.

శ్రీ చాడా వెంకటరెడ్డి(ఇందుర్తి): రాష్ట్రం అంతటా బంద్ ఉంది. చాలా మందిని అరెస్ట్ చేశారు...

( అంతరాయం )

డా. ఎన్. జనార్ధనరెడ్డి(నాగర్ కర్నూల్): ఎక్కడ సంఘీభావం? ఈరోజు అసెంబ్లీ ఎందుకు?

మిస్టర్ స్పీకర్ః గౌరవ సభ్యులకు నా అపీల్ ఏమంటే, గవర్నర్‌గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం ఉంది. కాబట్టి ఆ సమయంలో ఈ అంశం మీద మాట్లాడడానికి అవకాశం ఉంది. మీరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని చెప్పదలచుకున్నది మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి. ఆ అవకాశాన్ని వినియోగించుకొని మీరు మాట్లాడే సమయంలో మాట్లాడండి.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః సభను వాయిదా వేసుకొని వెళితే సంఘీభావం ......

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్ః మోషన్ ఆఫ్ థాంక్స్ అంటే అనేక అంశాలు వస్తాయి. ప్రతియొక్క సమస్యనూ దీనిలో మాట్లాడే అవకాశం ఉంటుంది.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు)ః బయట ప్రజలు ఉద్యమం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః సంఘీభావం తెలపాలంటే శాసనసభలో దీని మీద చర్చిస్తే సంఘీభావం తెలిపినట్లు అవుతుంది. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో అవకాశం ఉంటుంది. సభను వాయిదా వేయడం వల్ల సంఘీభావం ఎలా ఉంటుంది? సమస్య మీద అప్పుడు మాట్లాడండి, అది మంచి అవకాశం. ఇంతకన్నా మంచి అవకాశం ఉండదు. ఇప్పుడు రోశయ్యగారు మాట్లాడతారు.

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఎవరికీ భిన్నాభిప్రాయం లేని సమస్య మీద మనం సభను వాయిదా వేసుకోవలసిన అవసరం లేదు. ఎవరికయినా అభిప్రాయభేదం ఉంటే, వారి ఆలోచనకి ప్రభుత్వ ఆలోచనకి తేడా ఉంటే..

( అంతరాయం )

( గౌరవ సభ్యులు శ్రీ కె. అచ్చన్నాయుడు అక్కడ వారిని అరెస్ట్ చేశారుఅని అనసాగారు )

అచ్చన్నాయుడుగారికి తమ ద్వారా నమస్కరించి చెబుతున్నాను, వారిని పద్ధతి మార్చుకోమనండి. అందరికి తెలుసు. భినాభిప్రాయం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బంద్ కాల్ ఇస్తే, ఆర్.టి.సి. సర్వీసెస్ రద్దు చేసి ప్రభుత్వం దీనికి సానుభూతి తెలిపింది. స్పష్టంగా నిన్న ఆ శాఖామంత్రిగారు ప్రకటన చేశారు. మేము వ్యతిరేకించడం లేదు. అంతేకాదు. మొన్న ప్రధానమంత్రిగారిని కలిసినప్పుడు, వారందరితో కలిసి మాట్లాడివచ్చాము. వాస్తవంగా, కేంద్ర ప్రభుత్వం ఈ దిశలో ఆలోచిస్తోంది. అందువల్ల, సభను వాయిదా వేయడం వల్ల సంఘీభావం అనుకోవడం కాదు. సలహాలు చెప్పమనండి. కేంద్రం ఆలోచిస్తున్నది కాబట్టి అవసరమయితే రాజ్యాంగాన్ని సవరించయినా, ఇది అమలుచేయడానికి కేంద్రం కట్టుబడి ఉంది. దీనిలో మార్పు లేదని స్పష్టంగా చెప్పారు. అదీకాకుండా, ఇంకా ఏమైనా చెప్పాలంటే, సలహా ఇవ్వమనండి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో ఫ్రీగా ఏమైనా మాట్లాడవచ్చు. దీని గురించి మాట్లాడమనండి. వేరే విషయం గురించి ప్రస్తావించవలసిన అవసరం లేదు.

ఉ.**8.40**

నేను మనవి చేసేదేమంటే, ఇప్పుడు ఈ రోజు మనకు గవర్నరు గారి ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపేటువంటి సాంప్రదాయబద్ధమై నటువంటి ఒక తీర్మానం చేస్తున్నాము. గవర్నరు గారి ప్రసంగం పైన దన్యవాదాలు తెలిపేటువంటి సాంప్రదాయబద్ధమైన కార్యక్రమం ఉంది. ఆ తీర్మానాన్ని ప్రవేశ పెట్టి, తీర్మానం ప్రవేశ పెట్టిన తర్వాత కావాలంటే మీరు మాట్లాడండి. తీర్మానాన్ని ప్రవేశ పెట్టే వారు గానీ, దాన్ని ప్రతిపాదించే వారు గానీ, సెకండ్ చేసే వారు గానీ చాలా క్లుప్తంగా మాట్లాడతారు. వారు కూడా ఈ ఓబిసి రిజర్వేషన్సును తప్పనిసరిగా ప్రస్తావన చేస్తారు. దాని తర్వాత ఎవరైనా మాట్లాడవ చ్చు. గౌరవ సభ్యులందరూ కూడా మీకు ఉన్నటువంటి ఆలోచనలు స్పష్టంగా చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ఆలోచనలకు తోడుగా , వాళ్లను స్ట్రెంగ్తన్ చేయడానికి గానీ, ఇది వేగిరంగా అమలు కావడానికి, దీని గురించి సలహాలు కూడా మీరు ఇస్తే బాగుంటుంది. అంతేగానీ సభను వాయిదా వేసుకుని వెళ్లిపోతే అంత ప్రయోజన కరమని నేను అనుకోవడం లేదు. దయచేసి ఈ విషయాన్ని గురించి ఆలోచించాలని నేను సభ్యులందరినీ ప్రార్థిస్తున్నాను.

(గౌ ప్రతిపక్ష సభ్యులు అందరూ తమ సీట్లలో నిలబడి సభకు అంతరాయం కల్పించారు.)

డా. ఎన్. జనార్దన్ రెడ్డి: అధ్యక్షా, ఓబిసి ల రిజర్వేషన్ను గురించి ఒక్క మాట కూడా లేదు. ఇక్కడ దాని గురించి ఎలా చర్చిస్తాము.?

మిస్టర్ స్పీకర్ : మీరు దయ చేసి వినండి. Kidly avail the opportunity while speaking on Governor's Address. తర్వాత మీరు మాట్లాడేపుడు దాని పైన మాట్లాడండి.

( అంతరాయం )

If this is your attitude, nobody can help you. My appeal to the Hon'ble Members is, discussion on the Motion of thanks to the Governor's Address is a Constitutional Requirement. Whatever you want to express, you can do the same at the time of discussion on Governor's Address. Kindly avail that opportunity. Whatever you want to say you are free to say.

డా. నాగం జనార్దన రెడ్డి : అధ్యక్షా, సంఘీ భావం ఎక్కడ ఉంది?

MR. SPEAKER : First, let me make an announcement.

## ప్రకటనలు

### 1. 3-4-07 తేదీ నాటి గవర్నర్ గారి ప్రసంగపు ప్రతులను సభ ముందు ఉంచుట గురించి

I am to acquaint the House that on 3rd April, 2007, the Governor was pleased to address the Members of the House and two copies of his Address has been placed on the Table of the House.

I got one more announcement to make.

### 2. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సవరణల స్వీకరణకు గడువు గురించి

The amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to Legislature, up to 5-00 PM on 7th April, 2007.

Now, Sridhar Babu will move the motion and it will be seconded by Sri Manikya Varaprasada Rao.

( Then Sridhara Babu moved the motion amidst interruptions)

# గవర్నర్ గారి ప్రసంగంపై తీర్మానం

SRI D. SRIDHAR BABU (Manthani) : Sir, I beg to propose :

" That the Members of Andhra Pradesh Legislative Assembly are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of the Legislative Assembly on 03rd April, 2007."

SRI D. MANIKYA VARA PRASADA RAO(Tadikonda) : Sir, I am seconding the motion.

MR. SPEAKER : Motion moved. వారిద్దరూ గవర్నరు గారి ఉపన్యాసం పై చేసే ధన్యవాద తీర్మానం పై ప్రసంగిస్తారు. వారిద్దరూ తొందరగా కంప్లీట్ చేస్తారు. ఆ తర్వాత .. you can speak. ఇప్పుడు ఇంత కంటే మంచి అవకాశం మీకు ఏదీ రాదు. గవర్నరు గారి ఉపన్యాసం పైన ధన్యవాద తీర్మానంపై మీరు మాట్లాడేందుకు అవకాశం ఉంది. This is a constitutionally mandated requirement. You are entitled to express whatever you want. Kindly avail that opportunity. Whatever you want to say, you are free to say the same during the discussion.

( అంతరాయం )

శ్రీ డి. శ్రీధర బాబు : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం గురించి మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు గౌ. ముఖ్యమంత్రి గారికి, అదే విధంగా గౌరవ శాసన సభాపతి గారికి మొదటగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(Interruptions continued from the Telugu Desam Party Benches)

MR. SPEAKER : This is not the way. You can not do like this. Let me make the record straight. మీరు ఏమిటండీ కేవలం అల్లరి చేస్తామంటే ఎలా? నేను ఏమి చెబుతాను అనేది వినే ఓపిక లేకపోతే ఎలా? నేను చెప్పేది వినండి. స్పీకరు మాట్లాడేపుడు కూడా మాట్లాడ కూడదని ఇలా ......

డా. ఎన్. జనార్ధన రెడ్డి: మేము అల్లరి చేయడానికి సభలోకి రాలేదు.

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, గ్రామ సేవకుల గురించి కూడా ఇప్పుడు ఇక్కడ. స్పష్టంగా చెప్పాల్సి ఉంది.

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్య గారూ , గ్రామ సేవకులకు సంబంధించిన ఇష్యూ పై కూడా మీకు అవకాశం వస్తుంది. మీరు మాట్లాడండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, ప్రత్యేకంగా సమావేశమైనపుడు . This is ... హిస్టారికల్ అకేషన్ అని చెప్పినా కూడా తెలుగు దేశం పార్టీకి సంబంధించిన మిత్రులు, ఇతర అపోజిషన్ పార్టీల మిత్రులు అందరూ కూడా ఇదే విధంగా మొన్న బడ్జెట్ సమావేశాలలో కూడా పెండమోనియం ఇష్యూను డిస్కస్ చేయకుండా, డిమాండ్సును కూడా గిలిటన్ చేసే కార్యక్రమాలు చేశారు. ఈ నాడు మేము చెబుతున్న ఒక హిస్టారికల్ అకేషన్‌లో సభ సమావేశమైనప్పుడు మరి ఈ నాడు ప్రత్యేకంగా కూడా మనం అందరం చూడటం జరిగింది. మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాలలో కూడా వారు అలాగే చేశారు.

( గౌ. తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ కె. సుబ్బారాయుడు, శ్రీ డి. నరేంద్ర కుమార్, శ్రీ డి. ఉమా మహేశ్వర రావు, శ్రీ పి. కేశవ్, శ్రీమతి పి. సుజాత, శ్రీమతి ఎల్. లలిత కుమారి తదితర సభ్యులు స్పీకర్ పోడియంలోకి వచ్చి కూర్చుని సభకు అంతరాయం కల్పించారు. )

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడండని చెప్పిన తర్వాత కూడా ఇలా చేయడం ఏమిటి? ఇక్కడ కూర్చుంటే ఎలాగండీ? ఇదేమిటి? ఏం పరిస్థితి ఉంది ? ఏ పరిస్థితీ లేదు . అన్ని విషయాల గురించి మిమ్మల్ని మీరు మాట్లాడేపుడు చెప్పమని నేను చెప్పడం జరిగింది. ఇష్యూకు సంబంధించి ఉన్న పరిస్థితి మీరు మాట్లాడమని చెప్పడం జరిగింది. అయినా ఇలా చేయడం ఏమిటి? This is not proper. మీకు మాట్లాడే అవకాశం వస్తుంది. మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పండి. సుబ్బారాయుడు గారూ మీరు చర్చ కావాలి అన్నారు. చర్చ మొదలు కాకముందే ఇక్కడకు వచ్చి కూర్చుంటే ఫలితం ఉంటుందా? What is this? ఓబిసి రిజర్వేషన్సు అమలు చేయాలి అంటున్నారు. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు దాని గురించి మాట్లాడండి. కానీ మీ అభిప్రాయాలు ఏవైనా ఉంటే మీరు మాట్లాడేప్పుడు చెప్పాలి కానీ, ఈ విధంగా కాదు.

Now, the House is adjourned for 15 minutes.

**( The House then adjourned at 9-51 AM for 15 minutes)**

(సభ తిరిగి ఉ. 9.37 నిమిషములకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(ప్రతిపక్ష సభ్యులు తమ తమ సీట్లవద్ద నిలబడి ఉన్నారు)

MR. SPEAKER: Let us all express solidarity by continuing the Discussion. Now, Sridhar Babu Garu.

## సభా కార్యక్రమము

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, తెలుగుదేశంపార్టీవారు హౌస్ ఎడ్‌జర్న్ చేస్తేనే సంఘీభావం తెల్పినట్లు మాట్లాడుతున్నారు. వారు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క రోజు కూడా ఓ.బి.సి. రిజర్వేషన్‌గురించి మాట్లాడలేదు.

(అంతరాయం)

ఆనాడు ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో ఒకప్రక్క బి.జె.పి. అధికారంలో ఉండి మరొకప్రక్క తెలుగుదేశం పార్టీ కేంద్రంలో చక్రం తిప్పుతున్నప్పుడు ఆ రోజు ఓ.బి.సి. రిజర్వేషన్ చేద్దామనే చిత్తశుద్ధిలేని పార్టీ ఈరోజు సంఘీభావం తెలిపేందుకు సభను వాయిదా వేయమంటున్నారు.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు)

ఒక్కసారి గుండెమీద చేయివేసుకుని చెప్పమనండి. ఆనాడు అర్జున్‌సింగ్‌గారు చట్టంచేసేప్పుడు, ఓ.బి.సి. రిజర్వేషన్‌గురించి మాట్లాడుతున్నప్పుడు వారికి సంఘీభావంగా మీరు మాట్లాడలేని పరిస్థితిని మీరందరూ గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌరవసభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు)

చట్టసభల్లో ఉండి కూడా ఆనాడు యాంటి-రిజర్వేషన్ బిల్లుపైన ఏ ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఈనాడు కేవలం కోర్టు తీర్పును ఆధారంగా చేసుకుని ఇష్టారాజ్యంగా రాజకీయ లబ్ది పొందాలనే ఆలోచన చేస్తున్నారు. దీనిని గమనించాలని కోరుతున్నాను. ఈనాడు నేను ఖచ్చితంగా చెబుతున్నాను..............

(అంతరాయం)

ఉ.9.40

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని "ఒబిసి రిజర్వేషన్లకు సంఘీభావం తెలపాలి" అంటూ నినాదాలు చేశారు.)

అధ్యక్షా, ఈనాడు తెలుగుదేశం వారు హౌస్‌ను అడ్జర్న్ చేయమని, సంఘీభావం తెలుపమన్నట్లుగా మాట్లాడుతున్నారు. వారు అధికారంలో వున్నప్పుడు గడచిన 16 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రోజు కూడా ఒబిసి రిజర్వేషన్స్ గురించి మాట్లాడలేని వారు, ఆనాడు బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కూడా భాగస్వామిగా వుండి కేంద్రంలో చక్రం తిప్పుతున్నప్పటికీ ఒక్క రోజు కూడా ఒబిసి రిజర్వేషన్స్ చేస్తామని చెప్పే చిత్తశుద్ధి లేని పార్టీ ఈనాడు సంఘీభావం తెలిపేందుకు సభను వాయిదా

వేయమంటున్నారు. ఒక్కసారి గుండె మీద చేయి వేసుకొని వారిని చెప్పమనండి. ఆనాడు అర్జున్‌సింగ్ గారు ఒబిసి రిజర్వేషన్స్ చట్టం చేసేటప్పుడు వారికి సంఘీభావంగా మాట్లాడలేని పరిస్థితిని వారు గుర్తించాలి. వారు అనాడు తటస్థంగా వుండి అనాటి నుంచి రిజర్వేషన్స్ స్టిర్‌లో కూడా ఏ ఒక్క మాట మాట్లాడకుండా ఈనాడు కేవలం కోర్టు తీర్పును ఆధారంగా చేసుకొని రాజకీయ లబ్ది పొందాలనే ఆలోచన చేస్తున్నారు. దీనిని గమనించాలని కోరుతున్నాను.

(స్పీకర్ పోడియం వద్ద నున్న సభ్యులు "ఒబిసి రిజర్వేషన్లకు సంఘీభావం తెలపాలి" అంటూ నినాదాలుకొనసాగించారు.)

MR. SPEAKER : I have an announcement to make. Now, please go back to your seats. One minute. I request all of you to go back to your seats..

(స్పీకర్ పోడియం వద్ద నున్న తెలుగుదేశం గౌరవ సభ్యులు "ప్రభుత్వం ద్వంద్వ వైఖరి విడనాడాలి" అంటూ నినాదాలు చేశారు)

శ్రీ డి. శ్రీధర్ బాబుః అధ్యక్షా, హౌస్‌ను అడ్జర్న్ చేయమంటున్నారు .....గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న తీర్మానం ప్రవేశపెట్టి, ఏకగ్రీవంగా ఆ తీర్మానాన్ని పంపిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో అఖిలపక్ష డెలిగేషన్‌ను తీసుకెళ్లి గౌరవ ప్రధాన మంత్రి గారిని, ప్రతిపక్ష నాయకులను, ఇతర ప్రతిపక్ష ఫ్లోర్ లీడర్లను కలవటం జరిగింది. ఈనాడు మీరు ఆలోచన చేయండి. గౌరవ ప్రధానమంత్రి గారితో మాట్లాడి ఈసమస్యను పరిష్కారం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన కృషిని అర్థం చేసుకోకుండా కేవలం రాజకీయ లబ్ది కోసం మాట్లాడవద్దనే మాట చెబుతున్నాను. ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు కాని, మా యుపిఎ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారు కాని ఈనాడు ఒబిసి రిజర్వేషన్స్ పరంగా అమలు చేయటానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. దీనిని ఆలోచించాలని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు)

MR. SPEAKER : All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 3rd April, 2007."

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ నినాదాలు ఇంకా కొనసాగిస్తూనే వున్నారు)

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్ః సుబ్బరాయుడు గారూ,దయచేసి వన్ మినిట్ కూర్చోండి...... నేను పొద్దున నుండి చాలా స్పష్టంగా చెప్పుకుంటూ వచ్చాను. ఈ రోజు I have to enlighten. I request the Members, the very purpose of the House summoned today is to express motion of Thanks to the Governor's Address. మీరు బయట జరుగుతున్న అజిటేషన్ గురించి మాట్లాడటానికి స్కోప్ వుందని చెప్పాను. దానిపై

చర్చించండని చెప్పాను. See, this is the way the House can express solidarity. ఈ హౌస్ ద్వారా వారికి సాలిడారిటీ తెలపాలంటే మీరు మాట్లాడండి. మీరు మాట్లాడి ఆ సమయాన్ని ఉపయోగించుకోండి. ఆ పద్ధతుల్లో వెళ్లాలి కాని హౌస్‌ను నడపవద్దని అంటే ఎట్లా? This is not good.

(తెలుగుదేశం సభ్యుల నుంచి "గవర్నర్ గారి ప్రసంగంలో కూడా ఈవిషయం లేదు సార్ " అనే మాటలు వినిపించాయి)

అవునండీ...... ప్రసంగంలో ఏ మి వుందో, ఏమి లేదో అనేది మీరు మాట్లాడుతూ చెప్పండి. You avail that opportunity. మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి.
(తెలుగుదేశం సభ్యులు తమ నినాదాలు ఇంకా కొనసాగిస్తూనే వున్నారు.)

MR. SPEAKER : I cannot go on like this. This is not the right way.

(INTERRUPTIONS CONTINUED)
The House is adjourned to to meet again at 8.30 a.m. on Monday, the 9th April, 2007.

(Then the House adjourned at 9.47 a.m. to meet again at 8.30 a.m. on Monday, the 9th April, 2007.)